# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం । 17 । జూన్ । 2023 । పేజీలు : 6


## టూ వీలర్ రంగంలో అగ్రగ్రామీగా నిలిచిన ఫ్యాషన్ ప్లస్ వెహికల్స్



**నల్లగొండ, జూన్ 16( మనం న్యూస్ ) :** 2001 నుండి 2019 వరకు టూ వీలర్ రంగంలో అగ్రగామిగా ప్యాషన్ ప్లస్ వెహికల్ నిలిచిందని వెంకటరమణ మోటార్స్ అధినేతలు గట్టు వెంకన్న, రాంమ్మోహన్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలో రామగిరి రోడ్డు టూటౌన్ స్టేషన్ వెంకటేశ్వర థియేటర్ సమీపంలో ఉన్న వెంకటరమణ షోరూమ్ లో మెగా డిలవరి ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగా వచ్చిన ప్యాషన్ ప్లస్ 51 వెహికల్స్ లను హీరో కంపెనీ ప్రతినిధుల చేతుల మీదుగా గ్రాండ్ గా లాంచ్ చేసి కస్టమర్లకు డెలివరీ చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ 110 మంది కస్టమర్లు వెహికల్లను బుక్ చేసుకోవడం జరిగిందని కంపెనీ ప్రతినిధుల చేతుల మీదుగా 51 వెహికల్లను డెలివరీ చేయడం జరిగిందన్నారు. ప్యాషన్ ప్లస్ వెహికల్స్ కస్టమర్లక్ అనుగుణంగా కంపెనీ యాజమాన్యం తయారు చేయడం జరిగిందని తెలిపారు. అందుకేఈ వాహనాలపై కస్టమర్లకు ఆకర్షణ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ సైదులు, పద్మాకర్, రమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికేట్లు.. కిరి..కిరి..?

- కాలేజీలలో యాజమాన్యాలు ముక్కు పిండి వసూలు
- కాదు.. కుదరదు అంటే మెమోలు ఇచ్చేదిలేందటు బెదింపులు
- పోలీస్ ఉద్యోగ అభ్యర్థుల పరేషాన్
- జిల్లా వ్యాప్తంగా మొత్తం అభ్యర్ధులు 5690 మంది
- ప్రభుత్వం నుండి సకాలంలో ఉపకార వేతనం రాక దుస్థితి

**సూర్యాపేట జూన్ 16 మనం ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక బోర్డు నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలను పరిశీలించేందుకు ఈ నెల 14 నుండి ఒరిజనల్ సర్టిఫికేట్లను ఉన్నత అధికారులు పరిశీలిస్తున నేపథ్యంలో....... కొందరు అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికేట్లు తమ చదువుకున్న కళాశాలలో ఉండిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.... కళాశాల యాజమాన్యం అభ్యర్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్ ప్రభుత్వం నుండి ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో కొంతమంది కాలేజీ యాజమాన్యాలు అభ్యర్థుల ఒరిజనల్ సర్టిఫికేట్లను కళాశాలలోనే ఉంచుకోవడం జరిగింది.... ఇటీవల పోలీస్ శాఖలో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు జిల్లాలో 5690 మంది ఉన్న విషయం తెలిసిందే...... వీరికి సంబంధించి అధికారులు కుల ధృవీకరణ, పదవ తరగతి నుండి డిగ్రీ సర్టిఫికేట్లతోపాటు, ఇతరపత్రాలను, పరిశీలించనున్నారు. వీటితోపాటు నెటివ్‌ప్లేస్, డ్రైవింగ్, ఎన్‌సిసిలకు సంబంధించిన కోటాలో అర్హత పొందిన అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించాల్సి ఉంటుంది.... అయితే ఇదే సమయంలో అభ్యర్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ మంజూరు కాకపోవడంతో డబ్బులు చెల్లించని అభ్యర్థుల సర్టిఫికేట్లను కళాశాల యాజమాన్యం వద్దనే ఉండిపోయాయి...... అభ్యర్థులు తాము చదువుకున్న కళాశాలలోనే మెమోలు ఉండి పోవడంతో కాలేజీ యాజమాన్యం నుండి తీసుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు....... ఫీజు రియింబర్స్‌మెంట్ ద్వారా రావాల్సిన డబ్బులు కడితేనే తమ సర్టిఫికేట్లను ఇస్తామంటు యాజమాన్యం చెప్పడంతో నిరపేద అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరికొందరు చేసేది ఏమిలేక కళాశాల యాజమాన్యం అడినంత సొమ్మును మూట్ట జెప్పి సర్టిఫికేట్లను తీసుకుంటున్నారు.... పరీక్షలో ఉత్తీర్ణత పొంది, ఉద్యోగం పొందే సమయంలో అభ్యర్థుల అవసరాలను ఆసరగా తీసుకుని యాజమాన్యం ఒరిజినల్ మెమోలను చేతికి ఇవ్వాలంటే అడినంత డబ్బును చెల్లించాల్సిందేనంటు అభ్యర్థుల నుండి ముక్కు పిండి రావాల్సిన డబ్బును



ఇదే సరైన సమయంగా భావించి రావాల్సిన రూసుంను వసూలు చేస్తున్నాయి...... ఇదేమని కొందరు అభ్యర్థులు కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే ప్రభుత్వం నుండి స్టైఫాండ్ పడ్డాక అభ్యర్థుల డబ్బులను తిరిగి తీసుకోండి అంటు నమ్మబలుకుతున్నారు.... అంతేకాకుండా వివిధ శాఖల్లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు పొందాలంటే కూడా ఒరిజినల్ సర్టిఫికేట్లు ఇవ్వాల్సిన పరిస్థితి........ ఇప్పటికైన కాలేజి యాజమాన్యాలు మానవత దృక్పథంతో ఆలోచించి నిరుపేద అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని సర్టిఫికేట్లను అందజేయాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణ ప్రగతి

**- మెప్మా మహిళా సంఘాలు, మున్సిపల్ సిబ్బంది బతుకమ్మ ఆటపాటలు**

**- వసతుల క్పలనతో పట్టణ -సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నాము.**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**భువనగిరి, జూన్ 16 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా మున్సిపల్ చట్టం అమలు వలన మున్సిపాలిటీలలో వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, మున్సిపాలిటీలు బలోపేతం అవుతున్నాయని జిల్లా కలెక్టరు పమేలా సత్పథి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు భువనగిరి పట్టణంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాలులో పట్టణ ప్రగతి దినోత్సం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం స్థానిక జీనియస్ స్కూల్ లో మానవహారం నిర్వహించి, జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం బతుకమ్మలు, బోనాలతో ర్యాలీ గా బయలుదేరి వై.ఎస్.ఆర్. గార్డెన్ చేరుకొంది. కార్యక్రమంలో మెప్మా మహిళా సంఘాల సభ్యులు, మున్సిపాలిటీ సిబ్బంది కలిసి నిర్వహించిన బతుకమ్మ ఆట పాటలలో జిల్లా కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో రాత్రి అనక పగలనక పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తున్న పారిశుద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తూ అభినందిస్తున్నానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలలో మౌళిక వసతులు పెరగాలని, ప్రజలకు అనుగుణంగా అవసరాలను తీర్చేందుకు చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, వసతుల కోసం, మున్సిపాలిటీల బలోపేతం కోసం ప్రత్యేకంగా మున్సిపల్ యాక్ట్ రూపొందించి పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో గతంలో ఉన్న 67 మున్సిపాలిటీలను 142 మున్సిపాలిటీలకు పెంచిందని, 6 మున్సిపల్ కార్పోరేషన్ల నుండి 13 మున్సిపల్ కార్పోరేషన్లను పెంచిందని, గత మూడు సంవత్సరాల నుండి పట్టణ ప్రగతి క్రింద ప్రతి నెలా మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేస్తూ మౌళిక వసతుల పెరుగుదల, మెరుగైన పారిశుద్యం, పచ్చదనం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని, గతంలో ప్రతి నెలా వేతనాల సమస్య ఉండేదని. ఇప్పుడు ప్రతి నెలా వేతనాలు ఆగడం లేదని అన్నారు. జిల్లాలోని 6 మున్సిపాలిటీలలో టియుఎఫ్ఐడిసి క్రింద 151 కోట్లు, పట్టణ ప్రగతి క్రింద 48 కోట్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ ఆటోలు, వైకుంఠధామాలు, సమీకృత వెజ్ నాన్వెజ్ మార్కెట్లు, డి.ఆర్.సి.సి. సెంటర్, వెండింగ్ జోన్స్, బస్తీ దవాఖానాలు, జంక్షన్ల అభివృద్ధి, రోడ్ల వెంట ప్లాంటేషన్ తదితర వసతుల కల్పనతో పట్టణ సర్వతోముఖాభి వృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఏ కొత్త పథకం ప్రారంభమైనా అది భువనగిరి మున్సిపాలిటీ నుండే మొదలు పెడుతున్నామని అన్నారు. గత 9 సంవత్సరాలలో పరిశుభ్రత నుండి పచ్చదనం పెరిగిందని, మున్సిపల్ యాక్ట్ లో

2లో...

## పట్టణాభివృద్ధిలో పారిశుధ్య సిబ్బంది పాత్ర కీలకం

- పేట మున్సిపాలిటీకి అవార్డులు ప్రగతికి నమూనాలు
- అభివృద్ధిని అడ్డుకునేటోల్లే అపనిందలు వేస్తున్నారు
- సిఎం కేసిఆర్ ముందుచూపుతోనే పల్లె, పట్టణ ప్రగతులు
- ప్రజల సంక్షేమం పుర అభివృద్ధి అడ్డుకోవడమే ప్రతిపక్షాల అజెండా
- పట్టణ ప్రగతి, మహాప్రస్థానం కార్యక్రమంలో మంత్రి జగదీష్‌రెడ్డి



**సూర్యాపేట జూన్ 16 మనం న్యూస్:** సూర్యాపేట పట్టణాభివృద్ధిలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాత్ర ఎంతో ఉందని, దానికి ఉదాహరణే పేట మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో అవార్డుల ను గెలుచుకోవడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో మహాప్రస్థానం, పట్టణ ప్రగతి సంబురాలు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మెడికల్ కళాశాల నుండి పిఎస్సార్ సెంటర్, నల్లాలబావి రోడ్డు మీదుగా మీని ట్యాంక్ బండ్ వరకు పారిశుధ్య వాహనాలతో, పారిశుధ్య కార్మికులు, వివిధ శాఖల మున్సిపల్ సిబ్బంది కోలటాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన మహాప్రస్థానంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రం ఏర్పడిన నాటి నుండి అభివృద్ధి విషయంలో ప్రత్యేక నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి

# ఎమ్మెల్యేపై ఐటీ దాడులను నిరసిస్తూ రాస్తారోకో..

## బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్



**భువనగిరి, జూన్ 16 (మనం న్యూస్):** భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి పై ఐటి దాడులు నిరసిస్తూ శుక్రవారం భువనగిరి పట్టణంలోని స్థానిక జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మోడీ డౌన్ డౌన్, బిజెపి డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి రాజకీయాలకు రాకముందుకే ఎన్నో వ్యాపారాలు చేసేవారని అప్పటినుంచి ఐటీ టాక్స్ లు కడుతూ న్యాయంగా ఉంటున్నారని అన్నారు. రాజకీయంగా ఎదుగుతున్న శేఖర్ రెడ్డిని చూసి ఓర్వలేక బిజెపి నాయకులు, కేంద్ర ప్రభుత్వం కావాలనే కుట్ర పన్ని ఐటీ దాడులు నిర్వహిస్తుందని ఆరోపించారు. ఎవ్వరు ఎన్ని కుట్రలు పన్నిన తెల్ల కాగితంలా శేఖర్ రెడ్డి బయటకు వస్తారని అన్నారు. రాస్తారోకోతో ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ జడలు అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సంఘం చైర్మన్ అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, ఎంపీపీ రాసాల నిర్మల, బి ఆర్ ఎస్ నాయకులు కిరణ్ కుమార్, రచ్చశ్రీనివాస్ రెడ్డి, జనగాం పాండు, నీలం ఓం ప్రకాష్ గౌడ్, అంకర్ల సంజీవ, సార నరసింహ, గాదె శ్రీనివాస్, చెన్న స్వాతిమహేష్, గుర్రాల శ్రీశైలం, ఉమామహేశ్వర్, రహీం పాల్గొన్నారు.

# పివైఎల్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి!

**కోదాడ, జూన్ 16 (మనం న్యూస్) :** లాల్ బంగ్లాలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఆధ్వర్యంలో పివైఎల్ జిల్లా మహాసభ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకులు డి రవి పాల్గొని మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన సూర్యాపేట పట్టణంలో పి వై ఎల్ జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభలో యువత ఎదుర్కొంటున్న సమస్యలు,పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చేయవలసిన పోరాటాలు ఉద్యమ కర్తవ్యాలను నిర్దేశించికొనుటకు గత ఉద్యమాలను సమీక్షించుకునుటకు ఈ మహాసభ నిర్వహించు కుంటున్నట్లు తెలియజేశారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



నిరు ద్యోగాన్ని నిర్మూలి ంచడంలో వైఫల్యం చెందాయని తిరిగి అధికారంలోకి రావడం కోసం చూపుతున్న శ్రద్ధ ఆరాటం ప్రజల సమ స్యలను పరిష్కరించ డంలో లేదని ఎద్దేవా చేశారు.ీ సూర్యాపేటలో జరిగే జిల్లా మహాసభను యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు కామల్ల అనంతరామయ్య, డివిజన్ నాయకులు నాగరాజు ,బ్రహ్మం,సైదులు ,సురేష్, కొండలు,ప్రతాప్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మాడుగులపల్లి, జూన్ 16 (మనం న్యూస్) :** మాడుగులపల్లి మండలంలో గల 28 గ్రామపంచాయతీలలో సుమారు 100 మంది పరిశుభ్రత కార్మికులు వృత్తి కొనసాగిస్తున్నారు వీరికి కేవలం 8500 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నటువంటి పరిస్థితి. పలువార్లు పోరాటాలు సమ్మెలు చేసినప్పటికీ పాలకులు వీరి వైపు కన్నెత్తి కూడా చూడనటువంటి పరిస్థితి. ఇప్పటికైనా వీరికి కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలి. అదేవిధంగా మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి, ఈఎస్ఐ పిఎఫ్ భీమా సౌకర్యం కల్పించాలి. నూతన రిక్రూట్మెంట్ చేయాలి అర్హులైన ప్రతి ఒక్కరిని బిల్ కలెక్టర్లుగా గ్రామపంచాయతీ కార్యదర్శులుగాప్రమోట్ చేయాలి. ఈ డిమాండ్స్ నెరవేర్చిన క్రమంలో ఈనెల 21 నుండి ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని శుక్రవారం స్థానిక ఎంపీడీవో జితేందర్ రెడ్డి కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.అనంతరం గ్రామపంచాయతీ మండల నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం భాగంలో, నూతన



అధ్యక్ష కార్యదర్శులుగా దర్శనం సైదులు , రౌండి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు వెంకన్న , నాగరాజు, రవీందర్ , కార్యదర్శి కొండేటి నరసయ్య,జానయ్య, కోశాధికారి లక్ష్మీ, నరసింహ,లను ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# హీరో ప్యాషన్ ప్లస్ బండి ఆవిష్కరణ



**మోత్కూర్, జూన్ 16(మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మి హీరో షోరూం లో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి, హీరో ప్యాషన్ ప్లస్ బండిని ఆవిష్కరించారు అనంతరం కేకు కట్ చేసారు బుక్ చేసుకున్న 8మంది వినియోగదరులకు హీరో ప్యాషన్ ప్లస్ బండ్లను అందజేశారు ఈ కార్యక్రమం లో షోరూం యజమాని మెట్టు మంగేష్, గణేష్ మున్సిపల్ వైస్ చేర్మెన్ బొల్లె పల్లి వెంకటకయ్య మున్సిపల్ కౌన్సిలర్లు

## నిర్లక్ష్యంగా పనితీరు



**తిప్పర్తి, జూన్ 16 (మనం న్యూస్) :** తిప్పర్తి మండలం మామిడాల గ్రామంలో ఏరు అవతల ఇటీవల గాలి దుమారాలకు కరెంటు పోలు కూలడం జరిగింది. కరెంటు వైర్లు మొత్తం కిందికి వేలాడుతున్నాయి అని గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడం దుర్మార్గమైన పరిస్థితి . అవి విరిగి కిందపడి వారం రోజులు పైగా అవుతున్నది ఇంతవరకు ఎవరు పట్టించుకో పోవడంతో రైతులు గ్రామ ప్రజలు కరెంటు వైర్లకు ఎవరైనా తగిలి చనిపోతారేమో అని భయభ్రాంతులకు గురవుతున్నారు.

## మేకను దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**చిట్యాల, జూన్ 16(మనం న్యూస్):** చిట్యాల మండలం తాళ్ళ వెల్లంల గ్రామంలో దోసపాటి యాదయ్య అనే రైతు తన వ్యవసాయ క్షేత్రం వద్ద మేకను పాకలో కట్టివేసి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి దొంగలించడం జరిగింది. రైతులు రాత్రి పగలు కష్టపడి పనిచేసుకుంటూ మేకలను పెంచుకుంటూ జీవనోపాధి పొందుతున్న రైతుల కడుపు కొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతు తన ఆవేదనని వ్యక్తం చేశారు.

## నేడు, రేపు భువనగిరిలో ఐలు రాష్ట్ర మూడవ మహాసభలు

**భువనగిరి, జూన్ 16 (మనం న్యూస్) :** ఈనెల 17, 18 తేదీలలో భువనగిరిలో జరిగే ఆలిండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర మూడవ మహాసభల ఆహ్వాన పత్రికలను జడ్జ్ లకు, న్యాయవాదులకు బార్ కార్యదర్శి నక్రకంటి మెగులయ్య, ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డిలు రామన్నపేటలో న్యాయవాదులతో కలిసి పంపిణీ చేశారు. 17న ప్రారంభం సందర్భంగా న్యాయ పంపిణీలో న్యాయవాదుల పాత్ర అనే అంశం పై సెమినార్ కు ముఖ్య అతిథిగా సుప్రీం కోర్టు రిటైర్డ్ జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్, 18 న జరిగే రాజ్యాంగం, న్యాయవ్యవస్థ అనే అంశంపై సెమినార్ కు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్వల్ బుయాన్, ముఖ్యఅతిథి చైర్మన్ తెలంగాణ బార్ కౌన్సిల్ ఏ. నర్సింహ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ మహాసభలకు 400 మంది ప్రతినెల హాజరవుతున్నారని 18న ఉదయం జరిగే సెమినార్ కార్యక్రమానికి జిల్లాలో ఉన్నటువంటి న్యాయవాదులు అందరు హాజరు కావాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, సంగిశెట్టి బాలరాజు, నాయకులు యాదాసు యాదయ్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## జై వీర్‌రెడ్డిని కలిసిన కొండూరి పవన్ కుమార్

**చింతపల్లి జూన్ 16**

**(మనం న్యూస్):**

మాజీ సీల్పీనేత కుందూరు జానారెడ్డి తనయుడు జై వీర్ రెడ్డిని శుక్రవారం చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(వనాల్)కు చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు కొండూరిపవన్ కుమార్ కలిశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్నీ వర్గాల ప్రజలకుసంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో కేవలం అవినతీ, భూకాబ్జలు నిర్వహిస్తూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగిందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసంకాంగ్రెస్ పార్టీ ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందన్నారు. దేవరకొండ ఖిల్లాపై నేనావాత్ బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ప్రజా సేవ చేసే వారికీ పీసీసీఛీఫ్ ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వడం జరుగుతుందన్నారు. బాలునాయక్ ఎమ్మెల్యే హయంలో దేవరకొండ సస్యశ్యామలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీరాజ్ ఖాన్, మాధవ రెడ్డి, డీసీసీ కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.



# అమృత ధార 44 కోట్లతో ఏర్పాటు చేస్తున్నాం

## –ఎమ్మెల్యే నోముల భగత్




**నాగార్జునసాగర్, జూన్ 16 (మనం న్యూస్):** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ హిల్ కాలనీలలో మిషన్ భగీరథ పథకం అమృతధార కింద 44 కోట్లతో ఇంటింటికి నీళ్ల కనెక్షన్ ఇవ్వనునట్లు నోముల భగత్ తెలిపారు . పట్టణ ప్రగతి కేవలం కేసీఆర్ కే సాధ్యమని, టిఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ ' బీఆర్ఎస్' ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడమేనని అందులో భాగంగా గతౌలో జరిగిన ఉప ఎన్నిక లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చినటువంటి హామీ లో భాగంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ప్రభుత్వ గృహాలలో నివాసం ఉంటున్న వారికి 58, 59 జీవో ద్వారా తమ సొంత ఇంటి కలను సాకారం చేశామని,నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి పనులలో భాగంగా హిల్ కాలనీ, పైలాన్ లో ఎస్ డి ఎఫ్ 25కోట్ల రూపాయల నిధులతో కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు వేశామని , 4 కోట్ల రూపాయలతో ఆడిటోరియం, రెండున్నర కోట్ల రూపాయలతో వెజ్, నాన్ వెజ్, మార్కెట్ లు,కోటి రూపాయలతో స్మశాన వాటికను నిర్మిస్తున్నామని, త్వరలో 44కోట్ల రూపాయలతో మున్సిపాలిటీలో 24 గంటలు నీళ్లు వచ్చే విధంగా అమృత్ 2.0 ప్రాజెక్టును కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నామని, 18 కోట్ల రూపాయలతో కమలానెహ్రూ హాస్పటల్లో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, టి యు ఎఫ్ డి సి 2 కోట్ల నిధులతో పైలాన్ బస్టాండ్ ఆధునికీకరణ, హిల్ కాలనీలో డిజిటల్ లైబ్రరీ పనులు నిర్మాణ దశలో ఉన్నవని,13 కోట్ల రూపాయల నిధులతో పైలాన్ కాలనీలో బస్తీ ధవఖాన పనులు పూర్తి అయినవని, బుద్ధవనంను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దామని . భవిష్యత్తులో ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు . ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా భవిష్యత్తులో నియోజకవర్గంలో టిఆర్ఎస్ కండువా తప్ప మరే ఇతర కండువా కనిపించకూడదని, నాకు ఎమ్మెల్యేగా కేవలం రెండున్నర సంవత్సరాలు మాత్రమే అవకాశం ఉందని ఈ అతి తక్కువ కాలంలో నే ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని మరలా నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని తెలియజేశారు. ఆ తరువాత 'సఫాయి అన్నా నీకు సలాం సఫాయి అమ్మ నీకు సలాం' అనే కార్యక్రమంలో మున్సిపాలిటీ శానిటైజేషన్ సిబ్బందిని ఎమ్మెల్యే నోముల భగత్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కర్ణ అనుషా శరత్ రెడ్డి, ట్రైకా చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్, వైస్ చైర్మన్ మంద రఘువీర్(బిన్ని), పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు కర్ణ బ్రహ్మానంద రెడ్డి, పెద్దవూర జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి పట్టణ కార్యదర్శి కాటు కృష్ణ, స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత ఓటు నమోదు చేసుకోవాలి: ఎంపీపీ భవానీ పవన్ కుమార్

**చింతపల్లి జూన్ 16(మనం న్యూస్):** ప్రజాస్వామ్యంలో 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలంగొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(వాల్)లో శుక్రవారం ఓటు నమోదు చేసే ప్రక్రిను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంగా ఉపయోగపడుతుందన్నారు. నేటి రాజకీయ చదరంగంలో ఓటు ఎంతో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమాజంలో 18 ఏళ్లుపూర్తి చేసుకున్న వారందరూ తమ పేర్ల వివరాలతో ఓటు నమోదు చేయడానికి బీఎల్వోలు అందుబాటులో ఉంటారని ఆమె సూచించారు. ఈ కార్యమంలో చింతపల్లి తహసీల్దార్ విశాలక్షీ, బీఎల్వోలు లీలావతి, యాదమ్మ జంగయ్య, కుక్కు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# నందికొండలో పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

**నాగార్జునసాగర్ జూన్ 16 మనం న్యూస్:** జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం పైలాన్ కాలనీలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేయడం జరిగిందని విజయపురి టౌన్ సిఐ బీసన్న తెలిపారు. ఇందుకోసం నాగార్జునసాగర్ సర్కిల్ పోలీసు ఫోర్సు మొత్తం ఈ ఆపరేషన్ లో పాల్గొన్నారు. సిఐ బీసన్నతో పాటు ముగ్గురు ఎస్సైలు,పోలీస్ సిబ్బంది 40 మంది వరకు ఈ ఆపరేషన్లో పాల్గొనడం జరిగింది. సిఐ బిసన్న తెలిపిన వివరాల ప్రకారం ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశం ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు ఉన్నట్లయినా, వాహనాలు దొంగ రిజిస్ట్రేషన్స్ కలిగి నకిలీ పేపర్లు సృష్టించిన , డాక్యుమెంట్స్ లేకుండా ఉన్న వాహనాలు, గంజాయి కి సంబంధించి ఉన్న వాహనాలు వాటన్నిటిని సీజ్ చేసి కేస్ చేయడం ముఖ్య ఉద్దేశమని వీటన్నిటిని మించి ప్రజలకు పోలీసు ఉన్నారు అనే భరోసాన్ని కల్పించడం ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఇట్టి ఆపరేషన్ లో మొత్తం 42 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని మొత్తం వాహనాలు 38 మోటార్ సైకిళ్లు,నాలుగు ఆటోలను సీజ్ చేయడం జరిగిందని . ఇవన్నీ సరైన పత్రాలు లేని వాహనాలుగా గుర్తించామని వీటన్నిటిని విచారణ జరిపి వాటికి సరైన ఒరిజినల్ పత్రాలు చూపించిన తర్వాత సంబంధించిన వాహన యజమానికి హ్యాండ్ ఓవర్ చేయడం జరుగుతుందని తెలిపారు.



# పట్టణాభివృద్ధిలో పారిశుధ్య సిబ్బంది పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి)



పెద్ద పీట వేసిందని, నూతనంగా ఏర్పాటు అయిన జిల్లాకు తలమానికమైన మెడికల్ కళాశాల నుండి మొదలుకొని మినిట్యాంక్ బండ్, ఇంటిగ్రేటేడ్ మార్కెట్, మహాప్రస్థానం ఏర్పాటు, రహాదారి విస్తరణ వంటి అభివృద్ధి పనులను చేసి పేట ప్రజల మనుసుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందని తెలిపారు. అభివృద్దిని ప్రత్యేక్షంగా, పరోక్షంగా కోర్టుల ద్వారా అడ్డుకున్న శక్తులే ప్రభుత్వంపై అపనిందలు మోపుతున్నాయని, వాటిని అడ్డుకుని రికార్డు సమయంలో 52 గంటల్లో రహాదారుల విస్తరణను పూర్తి చేశామని అన్నారు. ఇక్కడి ప్రజలకు బోటునెక్కాలనే కోరికను కూడా తాజాగా ప్రారంభించామని, తొమ్మిదేళ్లలో సిఎం కేసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలే కారణమన్నారు. తెలంగాణ వస్తే ఎమోస్తుందోనని ఇప్పటికి అక్కడక్కడా వాగే మూర్ఖులకు జిల్లాకేంద్రంగా మారిన పేట అక్కడ నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవనం, మెడికల్ కళాశాల, కాళేశ్వరం నీళ్లు పెన్‌పహడ్ మండలంలోని రావిచెరువు వరకు 380 కిలో మీటర్లదూరం నుండి పారుతున్న సాగునీరు అని మొహం మీద చెంప చెల్లుమనిపించేలా ఉండాలన్నారు. 2014 ముందు పట్టణ ప్రజలకు మూసి కంపుకొడుతున్న నీటి నుండి విముక్తి లబించిదని అన్నారు. అనంతరం మున్సిపల్ శాఖలో వివిధ విభాగాలలో పని చేస్తున్న సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, కమీషనర్ రామాంజుల రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, కౌన్సిలర్‌లు, వివిధ శాఖల మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా పట్టణ ప్రగతి ఉత్సవాలు



**తిరుమలగిరి జూన్ 16 మనం న్యూస్ః** రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మున్సిపల్ పరిధిలో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యలయంలో నుండి తెలంగాణ చౌరస్తా వరకు పారిశుధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది భారీ ర్యాలీ మానవహారం నిర్వహించారు. మొదటిగా మున్సిపల్ చైర్ పర్సన్ రజిని జాతీయ జెండాను ఎగురవేసి పారిశుధ్య కార్మికులకు నూతన దుస్తువులను అందజేసి, శాలువతో సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, సిహెచ్‌వో బిచ్చు నాయక్, కౌన్సిలర్‌లు, ఆర్పిలు, ఆశావర్కర్లు, పుర సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# పట్టణాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- హుజూర్‌నగర్,నేరేడుచర్ల మున్సిపాలిటీలకు అధికనిధులు మంజూరు
- కౌన్సిలర్లు వార్డులలో పర్యటించాలి  - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్,జూన్16,మనంన్యూస్‌:** పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం అధికనిధులు కేటాయిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం హుజూర్‌నగర్,నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో పట్టణప్రగతి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. హుజూర్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు మున్సిపల్ సిబ్బంది, ఆర్పీ మహిళలు బతుకమ్మలతో కోలాట నృత్య ప్రదర్శనలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం స్థానిక స్వర్ణవేదిక ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో హుజూర్‌నగర్ పట్టణప్రగతి అభివృద్ధి పనులను వీడియో రూపంలో ప్రదర్శన చేశారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా 2014 నుండి నేటి వరకు హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్, సిబ్బందిని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ఘనంగా శాలువ, షీల్డ్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో హుజూర్‌నగర్, నేరేడుచర్ల పట్టణాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్ మున్సిపాలిటీ గత పాలకుల కాలంలో అభివృద్ధికి నోచుకోలేదని, దుమ్మునగర్‌గా పేరున్న హుజూర్‌నగర్‌ను సుందర్ నగర్‌గా తీరిచిదిద్దుతున్నామన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ప్రధాన రహదారి విస్తరణ పనులు, సెంటర్‌లైటింగ్, డివైడర్ ఏర్పాటు, డ్రైనేజీల నిర్మాణం, వార్డుల్లో విశాలమైన సీసీరోడ్లు చేపట్టి మౌలిక వసతులు కల్పించామన్నారు. మినీట్యాంక్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, బస్తీ దవాఖానాల ఏర్పాటు, ఏరియా ఆసుపత్రుల్లో రోగులకు నిరంతర వైద్యసేవలందించేందుకు వైద్యసిబ్బంది నియామకం, ఆక్సిజన్‌ప్లాంట్, డైయాలసిస్ కేంద్రం ఏర్పాటు, ఈఎస్‌ఐ ఆసుపత్రి, ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు ఔటర్‌రింగ్‌రోడ్డు నిర్మాణపనులు చేపట్టేందుకు ఇప్పటికే అక్రమనిర్మాణాలు, నివాసాలు తొలగించామన్నారు. మరో 3నెలలో హుజూర్‌నగర్ పట్టణాన్ని సుందరనగర్‌గా తీర్చిదిద్దుతామన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియబరచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీపీవో యాదయ్య, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్‌పాషా, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, దొంగరి మంగమ్మ, ములకలపల్లి రాంగోపి, చిలకబత్తిని సౌజన్య, గుండా ఫణికుమారి, కస్తాల శ్రావన్‌కుమార్, తేజవత్ రాజానాయక్, త్రివేణివెంకటేష్, కేఎల్‌ఎన్‌రావు, కుంటా ఉపేంద్రసైదులు, వీర్లపాటి గాయత్రిభాస్కర్, అమరబోయిన సతీష్, యరగాని గుర్వయ్య, అమరబోయిన గంగరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మీసాల అశోక్, పర్యావరణ ఇంజనీయర్ రాజశేఖర్, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# భట్టి విమర్శలు అర్ధరాహిత్యం

డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి

**గుండాల, జూన్ 16(మనం న్యూస్) :** మంత్రి జగదీశ్వర్ రెడ్డి పై గుత్తా సుఖేందర్ రెడ్డి పై కాంగ్రెస్ నేత బట్టి విక్రమార్క చేసిన విమర్శలు అర్ధరాహిత్యం అని ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బట్టి విక్రమార్క కు తెలంగాణలో జరుగుచున్న అభివృద్ధి కనబడుట లేదా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ప్రాంతం ఎడారిగా ఉండేదని రైతాంగానికి రోజుకు మూడు నాలుగు గంటలు మాత్రమే లో వోల్టేజ్ తో విద్యుత్తు ఇచ్చి స్టార్టర్లు మోటర్లు కాలిపోవడంతో రైతులు పంటలు పండించుకోక వలసలు పోయారని అన్నారు నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనతి కాలంలోనే రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ను అందిస్తూ ప్రాజెక్టుల నుండి కాలువల ద్వారా గ్రామాలలోని చెరువులు నింపి బోర్లలో బావులలో నీరు సమృద్ధిగా ఉందని అన్నారు వరి పంట సాగులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రెండవది గా ఎదిగిందని తెలిపారు రైతు పక్షపాతి కేసీఆర్ అని రైతులకు పంటకు సాగునీరు అందిస్తూ రైతు బంధు రైతు బీమా ఉచిత కరెంటు తోపాటు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణాలతోపాటు పల్లెలను అన్ని హంగులతో ఎలాంటి ఔషాకార్యాలు లేకుండా అభివృద్ధి పరుస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు అభివృద్ధిపై చర్చించడానికి నల్గొండ జిల్లా గడియారం సెంటర్ కు బట్టి విక్రమార్క రావాలని తాను వస్తానని సవాల్ విసిరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర



అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ మెంబర్ ఎండి ఖలీల్ వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి గడ్డమీద పండరి మార్కెట్ వైట్ చైర్మన్ మూగల శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సంఘు వేణుగోపాల్ గోల్కొండ రాములు గిరి కత్తుల శ్రీనివాస్ మద్దుల బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**త్రిపురారం, జూన్ 16(మనం న్యూస్):** త్రిపురారం మండల కేంద్రంలో ఈరోజు స్టాన్ ఫర్డ్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యా ప్రాజెక్ట్ లో కంప్యూటర్ ల్యాబ్ౙ ను ప్రారంభింహడానికి బెస్ట్ రన్నర్స్ సంస్థ తరుపున దుండగల్ క్రాంతి రెడ్డిఖిఅౄటజీ విచ్చేసి 10కంప్యూటర్ల ను ఉచితంగా ప్రెసెంట్ చేసి సంస్థ తరుపున ప్రారంభిచడం జరిగింది,ఈసందర్భంగా మాట్లాడుతూ స్టాన్ఫోర్డ్ స్కూల్లో ఉచిత విద్యా తో పాటు, కంప్యూటర్ శిక్షణ అవసరం అని చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీను, పాఠశాల యాజమాన్యం టీచర్స్ పాల్గొన్నారు.




## రైతులకు పంటలసాగుపై అవగాహణ కార్యక్రమాలు చేపట్టాలి

- నకిలీవిత్తనాలు అమ్మకుండా చర్యలు తీసుకోవాలి
- ఎంపీపీ గూడెపు శ్రీనివాస్



**హుజూర్‌నగర్, జూన్16, మనంన్యూస్‌:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ రైతులకు పంటల సాగుపై గ్రామాల్లో అవగా హణ సదస్సు నిర్వహి ంచాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాల యంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మండలంలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో చెరువుల నుండి మట్టితొలుకునేందుకు రైతులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆంధ్రరాష్ట్రం కృష్ణా, గుంటూరు జిల్లా నుండి నకిలీవిత్తనాలు హుజూర్‌నగర్ మండలానికి తీసుకొచ్చి అమ్ముతున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందని వ్యవసాయ, పోలీసు శాఖ సమన్వయంతో నకిలీవిత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ బైతుల్‌మాల్ నూతనకమిటీ ఎన్నిక



**హుజూర్ నగర్,జూన్16,మనంన్యూస్‌:** పట్టణ ముస్లీం సోదరులందరూ శుక్రవారం నమాజ్ అనంతరం ముస్లీం మతపెద్ద ముక్తి మహమ్మద్‌గౌస్ ఉద్దీన్ సూచనల మేరకు ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సలావుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కే. అలీ, కోశాధికారిగా ఎస్‌కే. రసూల్, ఉపాధ్యక్షుడిగా ఎస్‌కే. రహీం, ఎస్‌కే. ఇబ్రహీం, ఎండి రజలిబాబా, ఎండీ. అల్లావుద్దీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ కాల పరిమితి 3సంవత్సరాలు ఉంటుందని ముస్లీం మతపెద్దలు, ముస్లీం సోదరులు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు ఎంఎ మజీద్, ఎండీ. అజీజ్‌పాషా, మనసూర్‌అలీ, నవాబ్‌జానీ, రహీం, జానీపాషా, మస్తాన్, జానీ, అబ్బాస్, యూసుప్, సైదా, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

## కారు, బోలేరో వాహనాన్ని, ఢీ పలువురికీ గాయాలు



**చింతపల్లి జూన్ 16(మనం న్యూస్):** చింతపల్లి మండలం పోలేపల్లిరాంనగర్ గ్రామ ంశివార ంల్లోని హైవేపై శుక్రవారం హైదరాబాద్ నుంచి వేగంగా వస్తున్న కారు బోలేరో వాహనాన్ని ఢీకొట్టి ఇదే క్రమంలో మరోక కారును ఢికొట్టింది .ఈ సంఘటనలో పలువురికీ తీవ్ర గాయాలయ్యాయి. పోలేపల్లిరాంనగర్ గ్రామస్థులు గుర్తించి గాయపడిన వారినీఅంబులెన్స్ వాహనంలో మాల్ మార్కెట్ యార్డులోని పీపుల్స్ మల్టి స్పెషాల్టీ ఆస్పత్రికీ తరలించారు.

# మున్సిపాల్టీల అభివృద్ధి కి ప్రత్యేక నిధులు

–మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి



**మోత్కూర్ , జూన్ 16(మనం న్యూస్) :** మున్సిపాల్టీల అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందని మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణ ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందని, మోత్కూర్ మున్సిపాలిటీ కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. తొలుత మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మ్యాప్ ఆకారంలో మానవహారం ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ సావిత్రీ మేఘారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు, సమభావన సంఘాలకు, మున్సిపల్ సిబ్బంది, కార్మికులకు వివిధ విభాగాల్లో పని చేసినందుకు గాను ప్రశంసా పత్రాలను అందించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి యాదయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్, కౌన్సిలర్లు కారుపోతుల శిరీష శ్రీనివాస్, లెంకల సుజాత వేణు, ఎర్రవెల్లి మల్లమ్మయాదయ్య, మలిపెద్ది రజిత రాంరెడ్డి, వనం స్వామి, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, గుర్రం కవితలక్ష్మీ నర్సింహ్మారెడ్డి, కూరెల్ల కుమార స్వామి, కోఆప్షన్ సభ్యులు పోలినేని ఆనందమ్మస్వామిరాయుడు, షాహిన్ సుల్తానా, గనగాని నర్సింహ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

**హుజూర్‌నగర్,జూన్16 ,మనంన్యూస్:** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మహిళకు ఏబీ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా శుక్రవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లడ్‌డోనర్ నాగరాజుతో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఏబీ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు నాగరాజును అభినందించారు.



ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ వ్యవస్థాపకులు పినపారాళ్ళ వంశీ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

# అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్ రూమ్‌లను కేటాయించాలి

**సూర్యాపేట టౌన్‌జూన్ 16 మనం న్యూస్:** రాష్ట్రంలో ఇండ్లు, స్థలాలు లేని నిరుపేదలందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి నాగయ్య అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేధిక ఆధ్వర్యంలో ఈనెల 18 నుండి 27 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బస్సు జాతరను జయప్రదం చేయాలని జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన ప్రజా సంఘాల పోరాట వేధిక జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడుస్తున్న పేదవాడికి సొంత ఇళ్లు లేకపోవడం, ప్రభుత్వాలకు పేద ప్రజల పట్ల ఉన్న చిత్త శుద్ధి ఏమిటో స్పష్టమవుతుందన్నారు. ఉండటానికి ఇల్లులేక, చేసుకోవడానికి చేతినిండా పని దొరక్క అద్దె ఇళ్లలో ఉంటు అనేక అవమానాలు భరిస్తున్నారన్నారు. ఇండ్లు, ఇళ్లస్థలాలు, డబుల్ బెడ్‌రూం సాధనకై 2023 జూలై 3న జిల్లా కలెక్టరేట్ కార్యలయం ముందు ధర్నా నిర్వహిస్తామని, ఈనెల 18న సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కాపుగల్లుకు రాష్ట్ర బస్ యాత్రరానున్నదని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ యర్రం శెట్టి కిరణ్ రచించిన నా(న్న)కేమి తెలుసు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల పోరాట వేధిక జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున రెడ్డి,



నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరి, మట్టిపెల్లి సైదులు, ములకలపల్లి రాములు, కోట గోపి, గోవింద్, వెంకటేశ్వర్రావు, అంజిబాబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలో గణనీయమైన అభివృద్ధి

**కేసీఆర్ పాలనలో కృష్ణా గోదావరి జలాల సద్వినియోగం..!**
**తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**




**మిర్యాలగూడ,జూన్ 16 (మనం న్యూస్) :** సీఎం కేసీఆర్ పాలనలో పట్టణాలు,పల్లెల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నుండి ఏ ఆర్ సి గార్డెన్స్ వరకు కోలాటాలతో,బతుకమ్మలతో కొనసాగిన ర్యాలీను జెండా ఊపి ప్రారంభించి,క్యాంపు మైదానంలో నిర్వహించిన మానవ హారంలో పాల్గొన్నారు.అనంతరం స్థానిక ఏఆర్ సీ ఫంక్షన్ హాల్లో పట్టణ ప్రగతికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు.అనంతరం మున్సిపల్ శాఖకు చెందిన ఉత్తమ ఉద్యోగులను,శానిటేషన్ వర్కర్లను సన్మానించి,ప్రసంశ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.సీఎం కేసీఆర్ లేకుంటే అసలు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యేది కాదన్నారు.కేసీఆర్ సీఎం అవ్వకుంటే ఇంతటి అభివృద్ధి జరిగేది కాదన్నారు.సీఎం చొరవతోనే కృష్ణా,గోదావరి జలాలు మన ప్రాంతంలోకి మన పంట భూములకు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్ని వర్గాలకు మేలు చేస్తుందన్నారు.అదేవిధంగా మెప్మా నుంచి 48 సంఘాలకు విడుదల అయిన 4 కోట్ల 53 లక్షల రూపాయల చెక్కును మహిళా సంఘాలకు అందజేసి,నందిపహాడ్ కు చెందిన కప్పల రామారావు గారికి సీ.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా మంజూరు అయిన 3 లక్షల 50 వేల రూపాయల చెక్కును అందజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి,వైస్ చైర్మన్ కుర్ర విష్ణు,మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్,గోవింద రెడ్డి,ఉదయ్ భాస్కర్, తదితరులున్నారు.



# రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో అధికారుల పాత్ర కీలకం: జడ్పీ చైర్‌పర్సన్



**సూర్యాపేట టౌన్ జూన్ 16 మనం న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కీ లకంగా వ్యవహరిస్తున్న అధికారులందరి ధన్యవాదాలు తెలిజేస్తు, వారి కృషి వల్లనే విజయవంతంగా దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నామని జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపిక అన్నారు. శుక్రవారం ఆమె చైర్మన్‌గా వ్యవహిరించిన 1వ(ఆర్థిక, ప్రణాళిక), 2వ(గ్రామీణాభివృద్ధి), 4వ(విద్యా,వైద్యం), 7వ(పనులు) స్థాయి సంఘ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అధికారులు తప్పకుండా జడ్పీ కార్యలయంలో నిర్వహించే సమావేశాలకు తప్పకుండా హజరుకావాలని, జిల్లా వ్యాప్తంగా నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలకు తప్పకుండా ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, ప్రోటోకాల్ పాటించాలని, సమావేశాలలో ప్రజాప్రతినిధులు తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ సురేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

# చిట్యాల మున్సిపాలిటీలో పట్టణ ప్రగతి ఉత్సవాలు

–ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ ఖుష్బూ, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య,



**చిట్యాల, జూన్ 16(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు చిట్యాల మున్సిపాలిటీలో నిర్వహించిన పట్టణ ప్రగతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఈ దేశానికి ముమ్మాటికీ కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష. తెలంగాణ నుండి వలసలు వెళ్ళే రోజుల నుండి మన దగ్గరికే ఉపాధి కోసం వచ్చే రోజులు వచ్చాయి.నూతన ఆలోచనలతో, విన్నూత్నమైన సంస్కరణలతో దేశంలో గొప్ప నాయకుడిగా కేసీఆర్ చరిత్రలో నిలిచారు. కేసీఆర్ సారథ్యంలో ప్రతీ గ్రామం, ప్రతీ పట్టణం ప్రగతి పథంలో పరుగులు పెడుతున్నాయి. గత పాలకులకు, కేసీఆర్ కి చాలా వ్యత్యాసం ఉన్నది, కేసీఆర్ లాంటి నాయకుడు దేశంలో లేరు. యువనాయకుడు, మున్సిపల్ శాఖా మంత్రి కెటిఆర్ విజన్ తో పట్టణాల రూపు రేఖలు మారిపోయాయి. ఓడినా గెలిచినా నిత్యం ప్రజల్లోనే ఉన్నా, ప్రజలు ఇబ్బంది పడే పనులు ఎప్పటికీ చెయ్యలేదు. ప్రజా సంక్షేమమే తప్ప నాకు వేరే ఎజెండాలు, ఆకాంక్షలు లేవు. చిట్యాల పట్టణం లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరించడం జరిగింది. చిట్యాల పట్టణ అభివృద్ధి పనుల కోసం పలుమార్లు కేసిఆర్ , కేటీఆర్ మంత్రి తో చర్చించి నిధులు మంజూరు చేయించడం జరిగింది. మంచి చేసే వారిని, మీకోసం అండగా ఉండే ప్రభుత్వాన్నే వచ్చే ఎన్నికల్లో గెలిపించండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ ఖుష్బూ, స్థానిక మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, స్థానిక కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నార